నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం | 9 మే 2025





## విద్యతో పాటు ఆరోగ్యం, సంరక్షణ
# బాధ్యత ఉపాధ్యాయులదే

- ప్రతి పాఠశాలలో పారిశుధ్యం, పరిశుభ్రత మెరుగ్గా ఉండాలి
- గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం
- పేదింటి బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- పేద పిల్లల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, సిబ్బంది కష్టపడి పనిచేయాలి
- వర్క్‌షాప్‌లో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి








**సూర్యప్రతినిధి, ఒంగోలు**

విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ ఉపాధ్యాయుల బాధ్యత అని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం అమరావతిలోని విట్ యూనివర్సిటీలో గురుకులాల డీసీవోలు, ప్రిన్సిపాళ్లకు గురు మిత్ర ఏఐ యాప్, విద్యార్థులకు విద్య ఆరోగ్యం, సంరక్షణపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కి ముఖ్య అతిథిగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హాజరయ్యారు. గురు మిత్ర ఏఐ యాప్‌లో సీబీఎస్ఈ సిలబస్, విద్యార్థుల పాఠ్యాంశాలు రూపొందించడం జరిగిందని, ఇవి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని APSWREIS కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేశ్ మంత్రికి తెలిపారు. ప్రత్యేకంగా ఓ వెబ్‌సైట్ రూపొందించి అందులో విద్యార్థుల నెలవారి పరీక్ష ఫలితాలు, విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ అప్లోడ్ చేసి పర్యవేక్షణ చేసేలా ప్రణాళిక రూపొందించినట్టు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాం. విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ ఉపాధ్యాయుల బాధ్యత. విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి. పది, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గతంలో ఎన్నడూ లేని విధంగా నగదు పురస్కారాలు అందజేసి వారిని మరింత ప్రోత్సహిస్తున్నాం. వచ్చే

మిగతా 3లో



## రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదుపై బాపట్ల కలెక్టర్‌కు బంగారు పతకం

**గవర్నర్ అబ్దుల్‌నజీర్ చేతులమీదుగా అందుకున్న కలెక్టర్**

**రెడ్‌క్రాస్ అందించిన సేవలు మరువలేనివి**

**అంకితమిచ్చిన కలెక్టర్ జె.వెంకటమురళి**

**సూర్యప్రతినిధి, బాపట్ల**

రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదుపై వచ్చిన అవార్డు, బంగారు పతకాన్ని ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, రెడ్ క్రాస్ సంస్థకు అంకితం చేస్తున్నానని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ప్రకటించారు. ఏపి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డు, బంగారు పతకం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అధికారులు, సిబ్బంది, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధుల సమష్టి కృషితోనే బాపట్లకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. వారంతా క్షేత్రస్థాయిలో సమర్థంగా పని చేయడంతోనే రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ప్రజలకు విశేష సేవలందాయని తెలిపారు. ముఖ్యంగా కృష్ణానది వరద విపత్తు సమయంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, రెడ్ క్రాస్ సంస్థ అందించిన సేవలు మరువలేనవని కొనియాడారు. రెడ్ క్రాస్ సంస్థ సేవలు ఇక్కడ విస్తృతమయ్యాయని, సభ్యత్వ నమోదులోనూ బాపట్ల జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేశారన్నారు. అందరి కృషితోనే ఈ అవార్డు, బంగారు పతకం అందుకున్నానని, అందుకే వారికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు.






గురువారం ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ కె.సి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి

# విద్యుత్ శాఖపై జగన్ తప్పుడు ప్రచారాలు

- వైకాపా ప్రభుత్వంలో యూనిట్ రూ.9.30కి కొనుగోలు
- యాక్సిస్ ఒప్పందంతో రైతులకు ఉపాధి, యువతకు ఉద్యోగాలు
- ఐదేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన గత ప్రభుత్వం
- వైసిపి హయాంలో రూ.1.29 లక్షల కోట్ల రుణ భారం
- అవినీతి సొమ్ముతో స్థాపించినవే సాక్షి పేపర్, వైకాపా పార్టీ
- ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు పదేపదే తప్పుడు రాతలు
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

విద్యుత్ శాఖపై వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి చేసేవన్నీ తప్పుడు ప్రచారాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి గురువారం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. యాక్సిస్, బ్రూక్ ఫీల్డ్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలపై అవినీతి సొమ్ముతో ఏర్పాటు చేసిన సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో సెకీ నుంచి రూ.2.49కి విద్యుత్ కొనుగోలు చేసామనేది పచ్చి అబద్ధమని పేర్కొన్నారు. ట్రాన్స్మిషన్ లాసెస్, ఇతర ఖర్చులన్నీ కలిపితే రూ.5 పైనే ఖర్చు చేయాల్సి వస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై



జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అత్యధిక విద్యుత్ వినియోగం జరిగే సమయంలో ఒత్తిడిని తట్టుకునేందుకు, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ అందించేందుకు యాక్సిస్ బ్రూక్ ఫీల్డ్ ఒప్పందాలు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ ఒప్పందాలతో రాయలసీమ ప్రాంతంలో 400 మోగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఈ ఒప్పందం ద్వారా పీక్ అవర్స్‌లో కూడా యూనిట్ రూ.4.60కే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి హయాంలో 2022 లో రూ.5.12కు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే మా ప్రభుత్వం యూనిట్ విద్యుత్‌ను రూ.4.60కి తగ్గించి ఒప్పందం చేసుకున్నామని వివరించారు. 1,700 ఎకరాలను రైతుల నుంచి తీసుకుని వారికి ఏడాదికి రూ.31,000 కౌలు అందిస్తున్నామని అన్నారు. అంతేగాక రాష్ట్రానికి యాక్సిస్ ఎనర్జీ నుంచి 9 శాతం జీఎస్టీ రూపంలో ఆదాయం లభిస్తుందన్నారు. యాక్సిస్ ఎనర్జీ తన పెట్టుబడులను ఏపీలో పెట్టిందని దీని ద్వారా విద్యుత్ కొనుగోళ్లు చేస్తుండటం వల్ల ట్రాన్స్మిషన్ లాస్‌లు లాంటివి ఉండవని స్పష్టం చేశారు. ఇటువంటి ఒప్పందాల ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గించి ప్రజలపై భారం లేకుండా చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మిగతా 3లో

## రైలు నుంచి జారిపడి గాయాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: రైలు లో నుండి కిందపడి తలకు గాయమైన సంఘటన చింతలపూడి గ్రామం వద్ద బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. బాపట్ల పట్టణం శృంగార పురం లో నివాసం ఉంటున్న గురిందపల్లి దినేష్ (24) కారు డ్రైవర్ గా హైదరాబాద్ లో పని చేసుకుంటూ ఒకసారి తల్లిదండ్రులను చూద్దామని బాపట్ల కు వచ్చి వారితో రెండు రోజులు గడిపి మళ్లీ తిరిగి ప్రయాణంలో బాపట్ల రైల్వే స్టేషన్ లో రైలు ఎక్కి తెనాలిలో డెల్టా ఎక్స్‌ప్రెస్ ను అందుకునేందుకు బయలుదేరిన క్రమంలో రైలు లో డోర్ దగ్గర నుంచున్న దినేష్ ను డోరు ఒక్కసారిగా గాలికి వచ్చి తగలడంతో చింతలపూడి సమీపాన రైలు నుండి కింద పడి తలకు గాయమైంది. సమీప ప్రజలు బాపట్ల జి ఆర్ పి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకొని దినేష్ ను బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని తెలిపారు జీఆర్పి సిబ్బంది.

## పంట సాగు హక్కు పత్రంపై అవగాహన



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోమలి, సంగుపాలెం కోడూరు రైతు సేవ కేంద్రం పరిధిలో పంట సాగు దారుల హక్కు పత్రాల పై అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ సమన్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిట్లలవానిపాలెం మండల తహసిల్దార్ మెహర్ కుమార్ పాల్గొని ఈ పత్రాల వలన రైతుకు చేకూరానున్న లాభాలు, పంటల భీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టం, వ్యవసాయ రుణాలు తదితర ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సత్యానంద్, ఆర్బి శ్రీనివాసరావు, కోమలి గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉపాధి హామీ పనులలో భాగంగా పనిచేసే కార్మికులకు వేసవి తాపం కి కష్టం చూడకూడదు అని మజ్జిగ ప్యాకెట్లు అందించారు చందోలు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నిజాం. ఎండకు వడ దెబ్బ తగాలకుండా సూచనలు చేసి సుమారు 500 మందికి మజ్జిగ ప్యాకెట్ వితరణ చేశారు.

## నేడు టిడిపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఈనెల 9వ తేదీ శుక్రవారం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశుక్రవారం మధ్యాహ్నం గం 3.00 లకు భట్టిప్రోలు మార్కెట్ సెంటర్ వద్ద గల ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు తెలుగుదేశం పార్టీ నాయ కుల,కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరుగనున్నదన్నారు.ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యము గ్రామ కమిటీలు,బూత్, యూనిట్,క్లస్టర్ ఇంచార్జ్‌ల నియా మకం గురించి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ప్రియతమ నేత వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొంటారని సాయిబాబా తెలిపారు. కావున భట్టిప్రోలు మండల పరిధిలోని అన్ని గ్రామాల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని విజయవంతం చేయగలరని సాయి బాబా కోరారు.

## రాతి ముఖ మండప నిర్మాణానికి విరాళం



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖ మండప నిర్మాణమునకు మండలంలోని నాగులపాడుకు చెందిన జాగర్లమూడి వేణు బాబు సౌజన్య దంపతులు రూ 1, 00,116/- లు విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడుకి గురువారం అందించారు.ఆమేరకు సంబంధిత రసీదు ను స్వామి వారి ప్రసాదాన్ని ఆలయ కమిషనర్ తిమ్మా నాయుడు దాతకు అందించారు.

## తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవం: ఏఎస్పీ విఠలేశ్వర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పిల్లలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తీరుస్తూ ఉన్నత శిఖరాలకి చేరుకోవడానికి అహర్నిశలు శ్రమించే తల్లిదండ్రులే పిల్లలకు ప్రత్యక్ష దైవం అని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ అన్నారు. బాపట్ల పురపాలక సంఘం సహకారంతో స్టూడెంట్ ఇంటలెక్చువల్ ఫోరం (సిఫ్) ఆధ్వర్యంలో 10 రోజులపాటు మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్ని బోయిన శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఈ తరంలో మేము ప్రత్యేకం అను శీర్షికతో నిర్వహించిన ఏప్రిల్ 25 నుండి మే 8వ తేదీ వరకు జరిగిన స్టూడెంట్స్ సమ్మర్ క్యాంప్ లో పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని హానికరమైన జంక్ ఫుడ్ ను మానేయడం, సమయాన్ని సామర్థ్యాన్ని వృధా చేసే సెల్ ఫోన్ వీడియో గేమ్ ల వాడకాన్ని వదిలేయడం, తల్లిదండ్రులు ఆశించే ఫలితానికి అనుగుణంగా ప్రణాళికలను రూపొందించుకుంటూ కృషి చేయాలని నిర్ణయించుకోవడం వంటి అంశాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బాపట్ల పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ లో జ్ఞాపకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల భక్తి భావనను కలిగి ఉండాలని వారికి మించిన దైవం మరొకటి లేదని వారి తర్వాత గురువులను దైవంగా భావించాలని తద్వారా వారి ఆశీస్సులతో ఉన్నత స్థితికి చేరుకుంటారని ప్రసంగించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేసిన అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్ని బోయిన శ్రీమన్నారాయణను మున్సిపల్ కమిషనర్ అభినందిస్తూ ఈ కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ప్రముఖ కరాటే శిక్షకులు యర్రా నాగేశ్వరరావు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యం లోని జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ బాపట్ల వారు కళాజాతర బృందాలను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం ను జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్.ఎస్.విజయమ్మ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్.ఎస్.విజయమ్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లా వ్యాప్తంగా పట్టణ మురికివాడల్లో, బస్టాండ్ సెంటర్స్ లో,మార్కెట్ ఏరియాస్ లో మొత్తం 20 ప్రోగ్రామ్స్ ద్వారా ఈ మే నెల – 25 లో కళాజాత బృందాలు వీధినాటకముల ద్వారా హెచ్.ఐ.వి /ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని అని పేర్కొన్నారు. ఈ కళాజాత బృందాలు వీధి నాటకముల ద్వార హెచ్.ఐ.వి /ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది,ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలి. హెచ్.ఐ.వి /ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి. జిల్లా డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రత్నమన్మోహర్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్.షేక్ మొహమ్మద్ సాదిక్ ,జిల్లా దిశా క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ జానిభాష, జిల్లాలోని టార్గెట్ ఇంటర్వెన్షన్ ఎన్జీఓస్ ,ఐసీటీసీ, డీసీఆర్సీ, పీపీటీసీటీ కౌన్సిలర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, కళాజాతర బృందాలు,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు .

## పట్టణ ఆదర్శ వేదిక సేవలు అభినందనీయం




రేపల్లె, మేజర్‌న్యూస్: వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించడానికి దాతల సహకారంతో పట్టణ ఆదర్శ వేదిక అధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ సాంబశివ రావు అన్నారు. గురువారం రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యం లో పెద్ద కూరగాయల మార్కెట్ వద్ద ప్రజల ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ఆదర్శ వేదిక వారు గత అనేక సంవత్సరాలుగా రేపల్లె పట్టణ ప్రజల తోపాటు పరిసర గ్రాలలో కూడా ప్రజల కు ఉపయోగ పడే విధంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అందులో భాగంగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. భవిష్యత్తు లో కూడా ఇదే విధంగా అనేక సేవా కార్యక్రమాలు పట్టణ ఆదర్శ వేదిక వారు చేపట్టాలని భగవంతుని కోరుకుంటున్నా అని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ.రామచంద్ర రావు, పట్టణ ఆదర్శ వేదిక కార్యదర్శి యడ్లపల్లి కిషోర్ బాబు,అధ్యక్షులు బి విమోహన రావు, సభ్యులు కె. ఆనంద రావు, పి. జవహర్,జి సాంబశివ రావు, ఇమా ముద్దీన్ ఖాద్ర, ఎస్ విజయ కుమార్, ఎన్ నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు మంజూరు చేయాలంటూ రాష్ట్ర శిశు సంక్షేమశాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, సవితలకు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ నేతలు వినతిపత్రాలు అందించారు. ప్రధానసమస్యలైన పనిభారాన్ని తగ్గించాలని, సంక్షేమ పథకాలను అమలు చేయాలంటూ ప్రస్తావించారు. మంత్రులిద్దరూ తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చినట్లు, రాష్ట్ర అధ్యక్షురాలు గద్దం అనంతలక్ష్మి తెలిపారు. ఆమె వెంట ప్రధానకార్యదర్శి లక్ష్మీనరసమ్మ, కళ్యాణి, వినీల ఉన్నారు.



## విజన్ డాక్యుమెంటరీ 2047 ఏర్పాటుకు కసరత్తు: జెడ్పీ డిప్యూటీ సీఈవో

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గ విజన్ డాక్యుమెంటరీ 2047 ఏర్పాటుకై కసరత్తు ప్రారంభించినట్లు ప్రకాశం జెడ్పీ డిప్యూటీ సీఈవో నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి బి బాలమ్మ అన్నారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం సమావేశం జరిగింది. నియోజకవర్గంలో నెలకొన్న భౌగోళిక పరిస్థితులు, చారిత్రక నేపథ్యం, ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యలు తదితర అంశాల గురించి పూర్తిస్థాయిలో కార్యాచరణ నిర్వహించనున్నామని, దీనికి గాను ఈనెల 17వ తేదీ అన్ని ప్రభుత్వశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. సమావేశంలో ఎంపీడీవో బి. సింగయ్య, సహాయ గణాంకాధికారి ఆర్ అమరనాథ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ రుసుము పెంపుపై అభిప్రాయ సేకరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కమీషనర్ కార్యాలయంలో గురువారం పట్టణంలో ఉన్న వివిధ వ్యాపార రంగాల అసోసియేషన్స్ ప్రతినిధుల తో సంవత్సరిక వ్యాపార లైసెన్సుల రుసుము పెంపు పై మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి అవగాహన కల్పించారు. పట్టణంలోని వ్యాపార అసోసియేషన్ ప్రతినిధులు, శానిటరీ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పంట సాగు హక్కు పత్రంపై అవగాహన



రేపల్లె, మేజర్‌న్యూస్: కౌలు రైతు కార్డుల వలన అనేక లాభాలు ఉంటాయని రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ బాబు సూచించారు. గురువారం బేతపూడి రైతు సేవ కేంద్రం పరిధిలో పంట సాగు దారుల హక్కు పత్రాల పై అవగాహన కార్యక్రమంలో ఏ డి ఏ మాట్లాడుతూ పంటల భీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం, వ్యవసాయ రుణాలు ధాన్యం అమ్ముకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమ లో గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.







# ఉపాధి పనులను పటిష్టంగా చేపట్టాలి

## పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

## జయవరంలో ఉపాధి పనుల ఆకస్మిక తనిఖీ

## కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు పటిష్టంగా చేపట్టడంతో పాటు యావరేజ్ కూలీ రేట్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా డ్వామా అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని జయవరం గ్రామ పంచాయితీలో ఉపాధిహామీ పథకం పనులను కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా జయవరం గ్రామంలో సాగునీటి కాలువ పూడిక తీత పనులను పరిశీలన చేసి పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీల దగ్గరకు జిల్లా కలెక్టర్ వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఉపాధిహామీ కూలీలు వారి పనిచేసిన దానికి సకాలంలో వారి ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి లేనిదీ ఆరాతీశారు. అదేవిధంగా కూలీల హాజరు పట్టిక పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ షెడ్ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుని పని చేసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు,



అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత ఉపాధి హామీ పథకం సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

### కూలీలతో కలెక్టర్ ముఖాముఖి

ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీ మేడపల్లి రాజమ్మ నాకు విడో పెన్షన్ రావడం లేదని, పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే పెన్షన్ మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓను ఆదేశించారు. గత మూడు సంవత్సరాల నుండి నా భర్తకు ఆరోగ్యం బాగాలేక మంచంలోనే ఉన్నారని, నా కుమారుడు కూడా మరణించడం జరిగిందని, పెన్షన్ మంజూరు చేయాలని గ్రామస్తురాలు యరజర్ల భారతమ్మ జిల్లా కలెక్టర్‌ను కోరగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓను ఆదేశించడం జరిగింది. అనంతరం గ్రామంలో జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు పటిష్టంగా చేపట్టడంతో పాటు యావరేజ్ కూలీ రేట్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, డ్వామా అధికారులను ఆదేశించారు.

### ఫారం పాండ్, సోలార్ ప్యానెల్ పరిశీలన

అనంతరం ఎరమోసు సుధాకర్ పొలంలో నిర్మిస్తున్న ఫారం పాండ్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలన చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో యల్లవరపు వెంకట సుబ్బారెడ్డి ఇంటిపై పిఎం సూర్యఘర్ పథకం కింద నిర్మించుకున్న సోలార్ ప్యానెల్ నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు. జిల్లా కలెక్టర్ వెంట డ్వామా పిడి జోసెఫ్ కుమార్, తహసీల్దారు ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ పేరమ్మ, విద్యుత్ శాఖ ఈఈ హరిబాబు, ఎంపిడిఓ, డ్వామా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం

## ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

## నేలకొరిగిన రేకులు షెడ్లు, తడిసిన మిరప కళ్లాలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అకాల వర్షంతో అపార నష్టం వాటిల్లింది. గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ముండ్లమూరు, శంకరాపురం, పోలవరం, వేంపాడు, రావిపాడు, తమ్మలూరు, ఉమామహేశ్వరపురం, మారెళ్ల, జమ్మల మడక, మక్కెన వారి పాలెం, సుంకర వారి పాలెం గ్రామాలలో ఈదురు గాలులు తో కూడిన వర్షం కురిసింది. ఉమామహేశ్వరపురం, శంకరాపురం, తమ్మలూరు, నాయుడు పాలెం, పోలవరం గ్రామాలలోని మిర్చి కళ్లలలోని మిరపకాయ లు తడిసి పోయాయి. ముండ్లమూరులో శ్రీ సాయిబాబా విజిటబుల్ నర్సరీ నెట్ గాలికి లేచి పోయింది. సుమారు 20 నుండి 25 లక్షలు రూపాయలు నష్టం వాటిల్లిందని రైతులు వేణుగోపాల్, శేఖర్ రెడ్డి తెలిపారు. హోర్డింగ్‌లు నెలకొరిగాయి. జై ఆంధ్ర, శ్రీ లక్ష్మీ టిఫిన్ సెంటర్, పంజాబ్ దాబా రేకులు గాలికి లేచిపోయాయి. పోలంలోని బొప్పాయి కూడా నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# చీరాల తెదేపాలోకి భారీగా చేరికలు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య యాదవ్ సమక్షంలో టిడిపి పార్టీలోకి వలసల జోరుకొనసాగుతుంది. చీరాల మండలం వాడరేవు గ్రామానికి చెందిన 500 మంది మత్స్యకార కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు పట్టణంలో 20,21,22 వార్డుల్లోనుండి వైసిపికి చెందిన 200మంది కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఏమ్మెల్యే ఎం. ఏం కొండయ్య



యాదవ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.గత వైసీపీ ప్రభుత్వం లో మత్స్యకార భరోసా ను 10 వేల రూపాయలను అడపాదడప మాత్రమే అందిచారని, కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకార భరోసాను 20వేలుకు పెంచి అందించడం జరిగిందని,సిఎం చంద్రబాబు ఒకపక్క సంక్షేమ పథకాలను అందిస్తూప్రతి పేదవాన్ని ధనికుడిగా చేయాలనే సంకల్పంతో పి4 పద్దతిని ప్రవేశపెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూ రి మహేంద్ర నాథ్, టీడీపీ రాష్ట్ర నాయకులు గౌరీ అమర్నాథ్, ఏఎంసి చైర్మన్ కొతవరపు జనార్దన్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖపై జగన్ తప్పుడు ప్రచారాలు

మొదటి పేజీ తరువాయి ఆలోచన అని స్పష్టం చేశారు. పెట్టుబడిదారుల్ని తరిమికొట్టిన చరిత్ర జగన్‌ది అయితే, పెట్టుబడులు ఆహ్వానించి రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూ ఉపాధి కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని మంత్రి గొట్టిపాటి కొనియాడారు.

### షార్ట్ టైం పవర్ పర్చేజ్ పేరుతో దోపిడీ

రాష్ట్రం విడిపోయిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ గా మార్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా వైసీపీకి అప్పగిస్తే 2019 – 2024 వరకు విద్యుత్ రంగాన్ని విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. షార్ట్ టైం పవర్ పర్చేజ్ పేరుతో ఒక్క సంవత్సరంలోనే రూ.10,000 కోట్లు ఖర్చు చేసి ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని మోపారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎఫ్.పీ.పీ.ఐ ఛార్జీల పేరిట వేసిన రూ.20,000 కోట్ల విద్యుత్ భారం ప్రస్తుతం ప్రజలపై పడిందన్నారు.

### ఒక్క రూపాయి పెంచలేదు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర వాత ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీ పెంచలే దని మంత్రి స్పష్టం చేశారు. ఇకపై పెంచకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 2022 నవంబర్‌లో కేవలం సోలార్ విద్యుత్‌ను రూ.5.12కి యూనిట్ కొనుగోలు చేసేలా వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంద న్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇదే ఒప్పందం ద్వారా సోలార్, విండ్, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్‌ను యూనిట్‌కు రూ. 4.60కు పీక్ అవర్స్‌లో సరఫరా చేసేలా కొనుగోలు ఒప్పందం చేసుకున్నామన్నారు. పీక్ అవర్స్‌లో (అత్యధిక వినియోగ సమయం) కూటమి ప్రభుత్వం రూ. 4.60కు కొనుగోలు చేస్తున్న యూనిట్ ను వైసీపీ ప్రభుత్వం రూ.9.30కు కొనుగోలు చేసిందని మంత్రి వెల్లడించారు. ఇటువంటి నిర్ణయాలతో ప్రజల నెత్తిన ఐదేళ్లలోనే సుమారు రూ.1.29 లక్షల కోట్ల భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాజస్థాన్ సెకీతో చేసుకున్న ఒప్పందంతో డిస్కంలు, ట్రాన్స్‌కో, జెన్‌కోలు సర్వనాశనం అయ్యాయని తెలిపారు.

### అవినీతి సొమ్ముతో ఏర్పడ్డ మీడియాతో కూటమిపై నిందలు

అవినీతి సొమ్ముతో ఏర్పడ్డ సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభు త్వంపై నిందలు వేస్తూ విష ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్ అవినీతి చర్యలు, అనాలోచిత నిర్ణయాలతో తీవ్రంగా నష్టపోయిన విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే రాష్ట్ర వేసే కార్యక్రమాన్ని చేపట్టారని మండి పడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం చేసే మంచి పనులపై... జగన్ అండ్ కో చేసే అసత్య ప్రచారాలపై ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఏదేమైనా అత్యధిక వినియోగ సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు, రాష్ట్రంలో రైతులు, యువతకు లబ్ది కలిగించేందుకు విద్యుత్ ఒప్పందాలను చేసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు.

# విద్యతో పాటు ఆరోగ్యం, సంరక్షణ ఉపాధ్యాయులదే

మొదటి పేజీ తరువాయి

ఏడాది గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు రావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం. ప్రతి పాఠశాలలో పారిశుధ్యం, పరిశుభ్రత మెరుగ్గా ఉండాలి. పారిశుధ్య నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవు. ప్రిన్సిపాల్లు, వార్డెన్లు ప్రతిరోజు మరుగుదొడ్లు పరిశీలించాలి. పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్‌కి హాస్టల్ వార్డెన్లు తప్పనిసరిగా హాజరవ్వాలి. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కోసం ప్రతి వారం ఒక పీరియడ్ బోధించాలి. ప్రతిరోజు ఉదయం ప్రేయర్ లో వార్తాపత్రికల్లో వచ్చే దేశ, రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య అంశాలను విద్యార్థులకు తెలియపరచాలి. విద్యార్థినుల ఆరోగ్యం పట్ల టీచర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి కాస్మోటిక్ కిట్స్, నైట్ డ్రెస్ అందజేస్తాం. గురుకులాలు, వసతి గృహాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో అదనంగా మరుగుదొడ్లు నిర్మించాం. ఉచిత నీట్ కోచింగ్ సెంటర్లు 10కి పెంచుతున్నాం. పేదింటి బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్, డిప్యూటీ డైరెక్టర్ లావణ్యవేణి, విట్ యూనివర్సిటీ వైస్ చాన్సులర్, APSWREIS అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్, అన్ని జిల్లాల డీసీవోలు, ప్రిన్సిపాల్లు పాల్గొన్నారు.



## గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బాపట్లలో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాను అగ్రగామిగా నిలిపినందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి అవార్డు, పతకాన్ని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. గురువారం ఏపీ రాజభవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి అవార్డును అందుకున్నారు. గడిచిన ఏడాది కాలంలో బాపట్ల జిల్లాలో 1,200 మందిని రెడ్ క్రాస్ సభ్యులుగా చేర్పించారు. జిల్లాకు రూ.12 లక్షలు సొమ్మును సభ్యత్వ నమోదుతో రెడ్ క్రాస్ సంస్థకు ఆర్థిక వనరులను పెంచారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కృష్ణానది వరద విపత్తు సమయంలోనూ బాపట్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు ప్రణాళికతో జాగ్రత్త చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. ఆ సమయంలో ప్రజలకు విశేషంగా సేవలందించినందుకు జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. కలెక్టర్ వెంకట మురళి సతీమణి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ఎటువంటి సేవలకైనా సిద్ధం : సిహెచ్ఓ త్రినయని



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆపరేషన్ సింధూర్ తో మహిళల సత్తా చాటిన కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ లను ఆదర్శంగా తీసుకొని దేశంలో ఎంతటి విపత్కర పరిస్థితులైన వైద్య సేవలు అందించేందుకు ముందుంటామని ఉద్యోగ భద్రత కొరకు చేస్తున్న నిరసన 15 రోజులు అవుతున్న మా పట్ల ప్రభుత్వం కనికరించట్లేదని అన్నారు బాపట్ల జిల్లా సిహెచ్ఓ యూనియన్ నాయకురాలు త్రినయని. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా నిరవధిక సమ్మె జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం 6 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సి.హెచ్.ఓ.లను రెగ్యులర్ చేయాలి, ఎన్హెచ్ఎం ఉద్యోగుల తో సమానంగా 23% వేతన సవరణ జరగాలి, పని అధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలి, ఈపీఎఫ్ఓ పునరుద్ధరించాలి, క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలి, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలి. తమ హక్కులు తరువాత దేశం ముందు అంటూ భారత సైనికులకు మద్దతుగా నిలిచారు.ఎఫ్ ఆర్ ఎస్ నుండి సిహెచ్ఓ లకు మినహాయింపు నివ్వాలి, హెచ్ఆర్ పాలసీ లోని ఇంక్రిమెంట్, ట్రాన్స్ఫర్, ఎక్స్ గ్రేషియా, పితృత్వ సెలవలు మొదలగున్నవి అమలు చేయాలని తమ హక్కులు కాపాడుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిరసన తెలియజేస్తున్న శిబిరంలోను భారత సైన్యానికి మద్దతుగా జై హింద చెబుతూ పాకిస్థాన్ పై జరుగుతున్న ఉగ్రవాద ఏరివేతకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మద్దతు ప్రకటించారు. శిబిరంలో పాల్గొన్న జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గురువారం మోకాళ్లపై నిలబడి సెల్యూట్ చేస్తూ సైనికులకు మద్దతుగా జై హింద్ అంటూ నినాదాలు చేస్తూ వారిలో ఉన్న జాతీయతా భావాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో యూని యన్ నాయకులు ప్రతాప్ , కె.రాజు, రాజా కృపా నిధి, మాధురి, రత్న కుమారి , జోసెఫ్ పాల్గొన్నారు.

# తెదేపా శిక్షణ తరగతుల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ కార్యక్రమం రెండు రోజుల పాటు విజయంతంగా ముగిసింది. 2వ రోజు జరిగిన ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని శిక్షణ ఇచ్చారు. పైలట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఈ కార్యక్రమం ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకొని రాజకీయ శిక్షణ అందజేశారు. ప్రజా సంక్షేమం, అన్ని వర్గాల అభివృద్ధికి తెలుగ దేశం పార్టీ చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా తెలుగు దేశం పార్టీ నిర్మాణం, పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, ప్రజా పోరాటాలు, విజన్ 2047, లీడర్ షిప్ అండ్ గుడ్ గవర్నెన్స్, సోషల్ మీడియా ప్రధాన్యతలు, తదితర అంశాలపై పార్టీ నాయకులకు శిక్షణ ఇచ్చారు. అలాగే పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకొని వెళ్లేలా ఈ రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. నియోజకవర్గాల వారిగా నాయకుల అభిప్రాయాలు, సూచనలను తీసుకొని మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంది. రాబోయే రోజుల్లో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు అన్ని నియోజకవర్గాలకి నిర్వహించే విధంగా తెలుగుదేశం పార్టీ ఈ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు పాల్గొని శిక్షణ అందజేశారు.

## ఘనంగా 80వ కళాశాల వార్షికోత్సవ వేడుకలు




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ కళాశాల వార్షికోత్సవం ను మే 8, 2025న గురువారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఆచార్య ఎన్జీరంగా వ్యవ సాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. ఆర్ శారద జయ లక్ష్మి దేవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీ విద్యా ర్థులకు విలువైన సందేశాన్ని అందించారు. ఆమె మాట్లాడుతూ ఈ ప్రసిద్ధ కళా శాల అనేక మంది వ్యవసాయ నిపుణులను మన రాష్ట్రానికి అందిం చింది అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన హైదరా బాద్ ఇండి యన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్, డైరెక్టర్ డా. తార సత్యవతి మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయ రం గంలో నూతన ఆవిష్కరణలను పెంపొందించాలని పేర్కొన్నారు.

ఏ ఎన్ జి ఆర్ ఏ యు డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ వ్యవసాయ విద్యారంగంలో నూతన అవకాశాలను వివరించారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఏఎన్జిఆర్ఏయు రిజిస్ట్రార్ డా. జి.రామచంద్రరావు, ఏఎన్జిఆర్ఏయు టీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ ఏ.వి.రమణ హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రసూన రాణి బోధన, పరిశోధన, విస్తరణలో గత సంవత్సరం కళాశాల సాధించిన పురోగతి వార్షిక నివేదిక ను ప్రజెంట్ చేశారు. ఏప్రిల్ 17 నుండి ఏప్రిల్ 30, 2025 వరకు జరిగిన సాహిత్య, క్రీడా, సాంస్కృతిక పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అకడమిక్ మెరిట్ ఆధారంగా ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు అవార్డులు అందజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం వందన సమర్పణ తో ముగించారు.



## మహిళల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: స్వయం సహాయక సం ఘాల మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వము ప్రత్యేక కార్యాచరణ చేపట్టినదని ఎం.పి.డి.ఓ అద్దూరి శ్రీని వాసరావు అన్నారు .కర్లపాలెం మండలసమాఖ్య కార్యాల యంలో వి.ఓ.ఎ లకు వార్షిక జీవనోపాదుల రుణ ప్రణా లికపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి కుటుంభములో ఒక మహిళా వ్యాపారవేత్తను చేయటమే లక్ష్యముగా ప్రభు త్వము పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ మన్ననలు పొందిన మహిళాసంఘాలు పి.4 బంగారు కుటుంభాలను పేదరి కము నుండి బయటికి తీసుకురావటంలో తమ వంతు సహకారము అందించాలని కోరారు. కర్లపాలెం మండ లంలో సర్వే చేయగా 2291 కుటుంబాలను పీ 4 కింద అర్హత కలిగిన కుటుంబాలుగా గుర్తించామన్నారు. 5 కుటు ంబాలకు ఒక మార్గదర్శి చప్పున 450 మంది మార్గద ర్శకులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఎం శ్రీనివాసులు రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్ ధనలక్ష్మి ,అకౌంటేంట్ లక్ష్మి ,వి.ఓ.ఎ లు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి: ఏఐటియుసి




రేపల్లె, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా ఈ నెల 20న కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సంఘం విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాం జనేయులు పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగి ంచారు. ఈ సమావేశానికి గుమ్మడి నాగమల్లేశ్వ రమ్మ అధ్యక్షత వహించారు. నాగాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 44 చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వచ్చిందని ఈ లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోవడంతో పాటు సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును, యాజమాన్యంతో జీతభత్యాలు మాట్లాడుకునే హక్కును కొల్పోతామని యాజమాన్యానికి నచ్చితే ఉద్యోగం నచ్చక పోతే తొలిగించే విధంగా చట్టాలలో మార్పులు మోడీ తీసుకువచ్చారని నాగాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మే 20 దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఉద్యోగులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని నాగాంజనేయులు కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు బి. కుసుమ కుమారి, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి. శ్రీమ న్నారాయణ, అల్యూమినియం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె. వెంకటరమణ, మహిళా సమాఖ్య కన్వీనర్ క్రాప జయమ్మ, ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కాగిత శ్రీనివాసరావు, అధ్యక్షులు కొలుసు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పిన్నిబోయిన వెంకటేశ్వర్లుని పరామర్శించిన కోన



బాపట్ల మేజర్ న్యూస్: అనారోగ్యంతో చిన్న కాకాని లోని అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాపట్ల మండలం మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి పిన్నిబోయిన ఆదిలక్ష్మి భర్త వైసీపీ నాయకుడు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు ని పరామర్శించిన బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి.

# విశిష్ట సాహిత్య పురస్కారానికి ఎంపికైన డా. చేరెడ్డి మస్తాన్ రెడ్డి



అద్దంకి, మేజర్‌న్యూస్: పద్య సాహిత్యంలో విశిష్ట సేవలందించిన ప్రఖ్యాత కవి, పరిశోధకులు డా. చేరెడ్డి మస్తాన్ రెడ్డిని 2025 సంవత్స రానికిగాను "పుట్టం రాజు బుల్లెయ్య – రామలక్ష్మ మ్మల విశిష్ట సాహిత్య పురస్కారం" కు ఎంపిక చేసినట్లు ట్రస్టు అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి వెల్లడించారు. ఈ పురస్కార ప్రదానో త్సవం ఈ నెల 18 న పుట్టంరాజు కళాక్షేత్రంలో జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, కవులు, గౌరవ అతిథులు పాల్గొంటారు. డా. మస్తాన్ రెడ్డి రచించిన "కోదండరామ నక్షత్రమాల," "వీరాంజనేయ తారావళి," "భారత పద్యశైలి" వంటి కృతులు తెలుగు పద్యసా హిత్యంలో నూతన దిశలు చూపించాయి. ఆకాశవాణి, దూరదర్శన వేదికలపై పద్యాలు, ప్రవచనాల ద్వారా శ్రోతలను అలరించారు. సరసవినోదినిలో 300కి పైగా సమస్యాపూరణ పద్యాలు సమర్పించారు. నరసరావుపేట కాసు రాఘవమ్మ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రిన్సిపాల్‌గా సేవలందించారు. రాష్ట్ర అధ్యాపక పురస్కారం, పీహెచ్.డి., ఎం.ఫిల్. స్థాయి పరిశోధనలు వీరి విశిష్టతకు నిదర్శనాలు. ఈ పురస్కారం తెలుగు సాహిత్య ప్రపంచానికి గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు.



## సోమవారం 'మీకోసం' తాత్కాలిక రద్దు

### మంగళవారం నిర్వహణ

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 12వ తేదీన సోమవారం ప్రకాశం భవనంలోని నిర్వహించే 'మీకోసం' కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడమైయ్యిందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 12వ తేదీన జిల్లా రివ్యూ కమిటీ సమావేశం ఉన్నందున మీకోసం రద్దు చేసి మరుసటి రోజు మంగళవారం 13వ తేదీన మీకోసం నిర్వహించ నున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులందరూ కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు. మీకోసం మార్పును జిల్లాలోని ప్రజలు గమనించాలని, మంగళవారం జరిగే మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పదో రోజుకు చేరిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమ్మె




ఒంగోలు, మేజర్‌న్యూస్: కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని ఏపీఎంసీఏ స్టేట్ ఉపాధ్యక్షుడు మందగిరి రాజేష్ స్పష్టం చేశారు. సమ్మె చేపట్టి పది రోజులైనా ప్రభుత్వం స్పందించకపోవడం నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో గత 7 సంవత్సరాలుగా ప్రజలకు గ్రామ, కొండ ప్రాంత పరిదిలో ఆరోగ్య సేవలను అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టరేట్ వద్ద ఏపీఎంసీఏ ఆధ్వర్యంలో గురువారం సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంసీఏ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అనేక ఆర్ధికంగా, అర్థికేతర సమస్యల పరిష్కారం కోసం, రావలసిన బెనిఫిట్స్ కోసం చేపట్టిన సమ్మె 10 వరోజుకు చేరిందన్నారు. సమ్మె 10వ రోజుకు చేరినా ప్రభుత్వం స్పందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అన్నారు. 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిహెచ్‌ఓలను రెగ్యులర్ చేయాలని, ఎన్‌హెచ్‌ఎంలతో సమానంగా 23శాతం వేతన సవరణ చేయాలని, హైక్ అమలు చేయాలని, పెండింగ్ ఇన్సెంటివ్స్ వెంటనే విడుదల చేయాలని, ఇంక్రిమెంట్ పాలసీ ప్రారంభించాలని, ఈపిఎఫ్టి బెనిఫిట్‌ను పునరుద్ధరించాలని, ఎక్స్‌గ్రేషియా పాలసీ అమలు చేయాలని, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అమలు చేయాలనే డిమాండ్స్‌ను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెలు మరింత ఉధృతంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామన్నారు. అలాగే వినూత్నంగా ఆపరేషన్ సింధూరకు మద్దతు పలుకుతూ ప్లకార్డులతో వినూత్నంగా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో 538 మంది సిహెచ్‌ఓలు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీకాంత్, జిల్లా సెక్రెటరీ ప్రసన్న, జిల్లా ఉపాధ్యక్షురాలు జీవనజ్యోతి, జయశ్రీ, రమేష్, కామేష్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు కొలతలపై ప్రజలకు అవగాహన సదస్సు




పొదిలి, మేజర్‌న్యూస్: తూనికలు, కొలతలపై గురువారం స్థానిక విశ్వనాథపురం లో తూనికల కొలతల శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సమితి సభ్యులు పాల్గొని వివిధ దుకాణాల్లో వస్తువులను కొనుగోలు చేసి తూనికలలో వ్యత్యాసాలను చూసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం కనిగిరి రోడ్డు, రిలయన్స్ సూపర్ మార్కెట్ వద్ద ప్రజలకు తూనికలు, కొలతలపై అవగాహన క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో వినియోగదారులు హాజరై జయప్రదం చేయాలని తూనికల కొలతలశాఖ అధికారులు కోరారు.కార్యక్రమంలో నిర్వాహకులు షేక్ మోహిస్సిన్, ఇన్స్పెక్టర్, త్రిమూర్తి ,టెక్నీకల్ అసిస్టెంట్, కే. భాస్కర్, ఆఫీస్ సభర్డినేట్ మరియు వినియోగదారుల రక్షణ సమితి ప్రధాన కార్యదర్శి జీబీషా, సంయుక్త కార్యదర్శి ఎమ్. నరసింహారావు, పీఆర్ఓ షేక్ బాజీ, సలహాదారులు ఎమ్ సిహెచ్ సుబ్బారావు, రామకృష్ణ శర్మ, కే.యల్లమందరెడ్డి, ఎక్జిక్యూటీవీలు కె ఎస్ ఎన్. చావదరి, షేక్ షఫీ, ఎండి యునస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వంతెన నిర్మించండి

### వంతెన అవసరాన్ని అధికారులు, పాలకులు గుర్తించాలని కోరుతున్న పలు గ్రామాల ప్రజలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సుమారు 47 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన అది.. గత ఐదేళ్లుగా శిధిలావస్థకు చేరింది. రెండు ప్రక్కల ఉన్న రైలింగ్ పగిలిపోయి కేవలం ఒక వాహనం వెళ్ళే వీలుగా అప్పట్లో నిర్మించారు. ఇప్పుడు రద్దీ పెరిగింది.మరో వంతెన అవసరం ఏర్పడింది. చీమకుర్తి ూ కె. వి.పాలెం మధ్య ఒంగోలు బ్రాంచ్ కెనాల్ పై (ఓ.బి.సీ )పై నిర్మించిన పాత వంతెన ఇది. గత ఐదేళ్లుగా వంతెనకు తూర్పుగా మరో వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్న అధికారులు పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ఈ శిధిల వంతెనపై భారీ లారీలు గ్రానీ ట్రాలీలు తిరుగుతున్నాయి. ఎప్పుడైనా వంతెన పడిపోతే చీమకుర్తి నుండి దక్షిణం వైపు వాహనాలు పోవడానికి దారి మూసుకుపోతుంది. ఎన్ఎస్పి అధికారులు ఈ వంతెనను పరిశీలించి, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి మరో కొత్త వంతెన నిర్మిస్తే గాని వంతెన పై రాకపోకలు సజావుగా జరగవు. చీమకుర్తి నుండి కొండేపి కామేపల్లి, కందుకూరు వెళ్లే రహదారి ఇది.. వంతెన అవసరాన్ని అధికారులు పాలకులు గుర్తించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


## అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాల సంసిద్ధత ఉత్సవం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో పాఠశాల సంసిద్ధత ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని త్రిపురాంతకం సెక్టర్, మేడపి, దూపాడులో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో పాఠశాల సంసిద్ధత ఉత్సవాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎం.పద్మావతి, ఎంపీడీవో రాజకుమార్, తాహసిల్దార్ శ్రీనివాస్, ఈఓపిఆర్డి రామసుబ్బయ్య, జిల్లా ఐటీసీ ప్రథమ్ కోఆర్డినేటర్ ఎస్.వెంకట్రావు, సెక్టార్ సూపర్వైజర్ మరియకుమారి, హైమవతిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించి తల్లి దండ్రులుకు, గ్రామస్తులందరికీ ఆహ్వాన పత్రికల ద్వారా కార్యక్రమానికి ఆహ్వానం అందజేశారు. పాఠశాల సంసిద్ధ ఉత్సవంలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన పిల్లలు తమ తల్లిదండ్రుల సమక్షంలో 'రిజిస్ట్రేషన్ స్టాల్' వద్ద నమోదు అయ్యారు. అనంతరం 'సమగ్ర అభివృద్ధి స్టాల్' వద్ద వారి అభ్యసన నైపుణ్యాలను పరిశీలించి, 'కౌన్సిలింగ్ స్టాల్' ద్వారా తల్లిదండ్రులకు వారి పిల్లల బలాలు, మెరుగుపరచవలసిన అంశాలపై సవివరంగా వివరణ ఇచ్చారు. జిల్లా ఐటీసీ ప్రథమ్ కోఆర్డినేటర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ పిల్లలు జూన్ 12 న ప్రథమ తరగతిలో చేరేలోపు ఎటువంటి అభ్యాసంపై దృష్టి పెట్టాలి అన్న విషయాన్ని తల్లిదండ్రులకు స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన చిన్నారులందరికీ 'గ్రాడ్యుయేషన్ డే' నిర్వహించి వారిని సర్టిఫికెట్లతో సత్కరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభివృద్ధిని ప్రత్యక్షంగా చూచి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,తల్లులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వసాయం చెక్కుల పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలో నాలుగు రోజుల క్రితం భారీ వర్షం ప్రభావంతో పడిన పిడుగుల కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు ఎమ్మెల్యే మాలకొండయ్య చేతులమీదగా ప్రభుత్వ సాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పాతచీరాల కొత్తపాలెంలో పిట్టు పోతురాజు అనే రైతుకు చెందిన రెండు ఎద్దులపై పిడుగు పడి చనిపోవుగా వారికి 80వేలు, పాత చీరాల కొత్తపాలెంలో నాయుడు మనోహర్‌రెడ్డి అనే రైతు గేదపై పిడుగు పడి చనిపోవుగా వారికి 50వేలు అదేవిధంగా హరిప్రసాద్ నగర్‌లో కే.శ్రీనివాసరెడ్డి అనే రైతు గేదపై పిడుగు పడి చనిపోవుగా వారికి 50వేలు, కొత్తపేటలో కటకం మహేశ్వరరావు అనే రైతు గేదెపై పిడుగు పడి చనిపోవుగా వారికి 50వేలు, ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దన్ రావు, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ఎమ్మార్వో పార్వతి, మున్సిపల్ డిఈ రఘురామ్, అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్ఐ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సైబర్ నేరాలపై అవగాహన కల్గి ఉండాలని ఎస్ఐ కమలకర్ కోరారు. మండలంలోని మారెళ్ల గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు ఎస్ఐ అవగాహనను కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూసైబర్ నేరగాళ్ళు మీకు ఫోన్ చేసి వివిధ రకాలగా మాట్లాడి మీ ఫోన్‌కి ఓ.టి.పి వచ్చింది చెప్పమని అడుగుతారని మీరు ఓ.టి.పి చెబితే మీ అకౌంట్‌లోని డబ్బులు ను చేస్తారని అన్నారు. ఇటువంటి సంఘటనలు మారెళ్ల, పసుపుగల్లులో జరిగాయాన్నారు. ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తే కొంతమేర ప్రమాదాలు తగ్గుతాయాని అన్నారు. వాహన చోదకులు తప్పనిసరిగా వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని అన్నారు. హెల్మెట్ ధరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. గ్రామాలలో కోడి పందేలు, పేకాట ఆడిన తెలియచేయాలని, తెలియచేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చి అనుమానస్పదంగా ఉంటే పోలీస్ స్టేషన్లో తెలియ చేయాలని ఎస్ఐ కమలాకర్ కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్ధసారధి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల సీనియర్ టిడిపి నాయకులు, రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు సోదరుని కుమారుడు నవీన్ నాగజ్యోతిల వివాహ వేడుకలు బుధవారం రాత్రి పామూరులోని పువ్వాడి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి పాల్గొని నూతన వధూవరులు నవీన్ నాగజ్యోతిలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారధి, శ్రీరామ్ శ్రీనివాసులు, ఇండ్ల ప్రసాద్, సయ్యద్ జిలానీ, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల


# వదంతులను వ్యాప్తింప చేస్తే కఠిన చర్యలు: ఎస్పీ

సూర్యా ప్రతినిధి బాపట్ల: సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత రెచ్చగొట్టే వదంతులను వ్యాపింప చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఉన్న సోషల్ మీడియా, సైబర్ సెల్ విభాగాలను, డీపీఓ లోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ సోషల్ మీడియా, సైబర్ సెల్ విభాగాలను పరిశీలించారు. రెచ్చగొట్టే విధంగా వార్తలను సోషల్ మీడియా వేదికగా వ్యాపింప చేసే వారిని వేగవంతంగా గుర్తించాలని సోషల్ మీడియా సెల్ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి సామాజిక మాధ్యమాన్ని/ గ్రూపులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. విద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పోస్ట్ చేసే వారిని గుర్తించి వారి పూర్తి స్థాయి వివరాలను సేకరించి సంబంధిత



స్టేషన్ ఎస్.హెచ్.ఓ ద్వారా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీపీఓ లోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. డీపీఓలో పోలీస్ అధికారులకు, సిబ్బంది యొక్క జీతభత్యాలు, టిఏలు, ఇంక్రిమెంట్ లు, ప్రమోషన్లు మొదలైన ఫైల్స్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. సర్వీస్ బుక్కులు ఇతర అన్ని రకాల రిజిస్టర్స్ ని అప్ టు డేట్ ఉంచాలన్నారు. పోలీసు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సోషల్ మీడియా మాధ్యమాలపై సైబర్ సెల్, సోషల్ మీడియా పోలీసులతో నిరంతర నిఘా ఉంచామన్నారు. సోషల్ మీడియా వేదికగా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వదంతులు వ్యాపింప చేసినా, ఆడియో, వీడియోల రూపంలో సందేశాలను పోస్ట్ చేసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా అని నిర్ధారణ చేసుకున్న తర్వాత మాత్రమే పోస్ట్ చేయాలని సూచించారు. ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్ట్ చేస్తే సంబంధిత గ్రూప్ అడ్మిన్, నిర్వాహకులు వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఏవో శ్రీనివాసరావు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ జయ కుమార్, ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హాలులో విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ యేలం వెంకటయ్య కుమారుడు యాదగిరిష్, భానుశ్రీల వివాహం గురువారం జరిగింది. వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం వైసీపి పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపి ఇంచార్జి నారాయణ, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, జడ్పిటీసి మడతల కస్తూరిరెడ్డి, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, డాక్టర్ ఆర్ రామయ్య నాయుడు, కదిరి రమణయ్య, ముత్యాల ప్రతాప్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, ఏ.భాస్కర్ రెడ్డి, కటికల వెంకటరత్నం, బొట్టు శ్రీను, ఏడుకొండలు రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ దమ్ము వెంకటయ్య, పిల్లి రఘురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలం తోటవారిపాలెం పంచాయతీలలో వ్యవసాయ శాఖ బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా రైతులకు పిఎండిఎస్ విధానం గురించి వివరించి పలు రకాల చిరుధాన్యాలు గురించి అవగాహన కల్పించారు. చీరాల డివిజన్ ప్రకృతి వ్యవసాయ అధికారిని భారతి మాట్లాడుతూ తొలకరిలో చిరుధాన్యాలను భూమిలో ఏ విధంగా చల్లాలి అనే విషయాల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సావంతమైన నేలను గుర్తించి వ్యవసాయానికి అనువుగా చూసుకోవాలన్నారు. అనంతరం ఆదర్శ రైతును సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరావు, వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ కావూరి రమణారెడ్డి, ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్పీలు రైతులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**– తహశీల్దార్ కె.కె.కిషోర్ కుమార్**



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల తహసిల్దార్ కె.కె.కిషోర్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నూతన రైస్ కార్డుల కోసం ఆరు రకాల సేవలను అందుబాటులోకి తెచ్చిందని, వాటిలో నూతన రైస్ కార్డు జారీ, కార్డుల విభజన, చిరునామాల మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న సభ్యులను తొలగించడం, కార్డులను సరెండర్ చేయడం వంటి ఈ సేవలను దగ్గరలోని గ్రామ వార్డు సచివాలయం నుండి పొందవచ్చని, వారం తర్వాత వాట్సప్ గవర్నర్స్ ద్వారా కూడా సేవలు అందుబాటులోకి వస్తాయని ఈ సేవలను వినియోగించుకోవాలని మండల ప్రజలను కోరారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించే వారికి సాధికారత కల్పించేందుకు సర్వే : పురపాలక కమిషనర్



అద్దంకి, మేజర్‌న్యూస్: పురపాలక సంఘ పరిధిలో కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థా లు సేకరించి వారికి సాధికారత కల్పించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రవీంద్ర తెలిపారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన నమస్తే(నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం) పథకం కార్యక్రమం నిర్వహణ బాధ్యతను దళిత బహుజన రిసోర్స్ సెంటర్ స్వచ్ఛంద సంస్థకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఆమేరకు ఈనెల 14వ తేదీ పురపాలక సంఘం పరిధిలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు పురపాలక కమిషనర్ తెలిపారు. పొడి వ్యర్థాలను ఏరుకునేవారు, పారిశుధ్య కార్మికులు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థికాభివృద్ధి, ఆరోగ్య ప్రయోజనాలు, నైపుణ్యం మెరుగుదలకు తోడ్పాటు తోపాటు శిక్షణ ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇవ్వనున్నారు. ఈకార్యక్రమానికి సంబందించిన నియామక ఉత్తర్వులు, సర్వేకు సంబంధించిన చర్యల గురించి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో పురపాలక కమిషనర్ చర్చించారు. ఆయనతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ బలరామిరెడ్డి ఉన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి జీవ ధ్వజము ఊరేగింపు



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి జీవ ధ్వజము ఊరేగింపు కార్యక్రమం ఈ నెల 13వ తేదీ సాయంత్రం అద్దంకి పట్టణంలో జరుగుతుందని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు తెలిపారు. మహా కుంభాభిషేకము నేపధ్యంలో 14 నుండి 19 వరకు వివిధ పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 19 న ధ్వజ ప్రతిష్ట ఉదయం 9:30 గంటలకు నిర్వహించబడును. ఈ జీవ ధ్వజమును పూర్వ దాత మేదరమెట్ల శంకరా రెడ్డి కుమారులు రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి లు పునః ప్రతిష్ట వారి స్వంత ఖర్చులతో చేయించుచున్నారనీ తెలిపారు. ఈ విధంగా తయారు చేసిన జీవద్వజమును 13 వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు నంబూరి వారి పాలెం సహకార సంఘం కార్యాలయం నుండి నంబూరి పాలెం అంబేద్కర్ బొమ్మ , రేణంగవరం రోడ్డు, కాకాని పాలెం మండపం మీదుగా పోతురాజు గండి, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా పొట్టి శ్రీరాములు బొమ్మ, మున్సిపల్ ఆఫీస్, గాంధీ బొమ్మ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్ నుండి భవాని సెంటర్ మీదుగా శింగర కొండ దేవస్థానము వరకు సాగుతుందన్నారు. కావున శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం యొక్క జీవ ధ్వజ గ్రామ ఊరేగింపు నందు భక్తులు ప్రజలు పాల్గొని దిగ్విజయం చేయవలసినదిగా ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు తెలిపారు.

## సప్లిమెంటరీ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలో ఎస్ ఎస్ సి పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను, ఒకేషనల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎస్ ఎస్ సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 19 నుండి 28 వరకు జరుగుతాయని, ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12.45 నిమిషాల వరకు జరుగుతాయని, 19 సెంటర్లలో 3202 మంది విద్యార్థులు హాజరవ్వనున్నారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ( ఒకేషనల్ ) ఈనెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పదో తరగతి( ఒకేషనల్ ) పరీక్షలను 7 సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు, ఈ పరీక్షకు 873 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ (ఒకేషనల్ ) పరీక్షలను 3 సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు, 1184 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలు ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని, పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండేటట్లు చూడాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల్లో ఎలాంటి మాస్ కాపింగ్ జరగకుండా అన్ని పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్న పత్రాలను జాగ్రత్తపరచడంలో గాని, పరీక్షా తేదీలలో వాటిని పరీక్షా కేంద్రాలకు పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే కేంద్రాలకు ఆర్టీసీ అధికారులు బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయడంతో పాటు ఏఎన్ఎంలను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్తు ఉండేటట్లు ముందస్తు ఏర్పాట్లు చూడాలన్నారు. విద్యార్థులకు త్రాగేందుకు మంచినీరు అందుబాటులో ఉంచి పరిసరాలు శుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం రెడ్ క్రాస్ కృషి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న వారికి రెడ్ క్రాస్ సొసైటీ సహాయం చేసే అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావ్ అన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డు నాట్ చిత్రపటానికి పూలమాలవేసి రెడ్ క్రాస్ లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ యుద్ధంలో క్షతగాత్రులకు, పకృతి వైపరీత్యాల వలన దెబ్బతిన్న వారికి సహాయం చేయడమే రెడ్ క్రాస్ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం




ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఎం పరమానంద కుమార్, పి .ధనుంజయ్ రావు, బి రాజేష్,జి .వెంకటరెడ్డి. వి. బాబు తదితరులుపాల్గొన్నారు



## వీరయ్య మృతి తీరని లోటు: ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలులో గురువారం జరిగిన వీరయ్య సంస్మరణ సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. టిడిపి ఒక నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందని చెప్పారు. వీరయ్య కుటుంబానికి అండగా ఉంటామని కొండయ్య చెప్పారు. చీరా ల టిడిపి అధికార ప్రతినిధి మహేంద్ర నాథ్, యువ నాయ కుడు అమర్నాధ్, ఏఎంసీ చైర్మన్ కె జనార్ధన్ నాగేశ్వరావు బ్రహ్మయ్య టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో ఎమ్మెల్యే బూచేపల్లి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలం తూర్పు గంగవరం గ్రామంలో పార్టీ నాయకులు యాడిక యలమందా రెడ్డి భార్య దశదిన కర్మలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపి పోశం మదు సూధన్ రెడ్డి, పులి ప్రసాద్ రెడ్డి, పులి కృష్ణా రెడ్డి, కైపు కృష్ణా రెడ్డి, సర్పంచ్ వలి, కటకం శెట్టి శ్రీనివాసరావు, పి.దేవ దానం, బి.నాగ మల్లేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి : ఎస్సై శివకుమార్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం సెంటర్ నందు వాహనాలను తనిఖీ చేసిన చందోలు ఎస్సై వెంకట శివకుమార్ వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారిపైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు.

# ప్రజా ప్రతినిధులు సహకారంతోనే మండల అభివృద్ధి సాధ్యం: ఎంపిడివో




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీలు, సర్పంచులు సహకరిస్తే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని మండల పరిషత్ అధికారి రాజ్ కుమార్ అన్నారు. ఇటీవల నూతనంగా జరిగిన మండల పరిషత్ అధ్యక్ష పదవి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆళ్ళ సుబ్బమ్మ అధ్యక్షతన తొలిసారిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ త్రిపురాంతకం దూపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ భాస్కర్ డాక్టర్ బ్రహ్మ తేజలు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవిలో ప్రజలు ఎదుర్కొంటున్న వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్తగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్నామని ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లోని ఆశ వర్కర్ల ద్వారా వడదెబ్బకు గురైన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసేందుకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి వడదెబ్బ తీవ్రతను తగ్గించేందుకు తమ వంతు కృషిగా ప్రభుత్వ పరంగా అందినటువంటి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఇతర ద్రవపదార్థాలను అందజేసేందుకు సమయత్వం చేస్తున్నామని వారన్నారు ఈ విషయంపై గుట్టల ఉమ్మడివరం ఎంపీటీసీ సభ్యులు ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు వడ దెబ్బ సోకకుండా ముందు జాగ్రత్తగా ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అవసరమైనన్ని తెప్పించి కూలీలు ఏ విధంగా కూడా ఇబ్బంది పడకుండా చూసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యాధికారులను ప్రశ్నించారు. ఈ విషయంపై ఉన్న స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఇలా చేయడం తగదని ఆంజనేయ రెడ్డి అన్నారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ఐసిడిఎస్ అధికారులు హాజరయ్యారు.

## వీరయ్యచౌదరి మరణం పార్టీకి తీరనిలోటు

### సంస్మరణ సభలో తాజా, మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, పలువురు నేతలు ఘన నివాళి







నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అమ్మనబ్రోలు గ్రామంలో గురువారం మాజీ ఎంపీపీ, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి క్రి.శే. ముప్పవరపు వీరయ్య పెద్దకర్మ, సంస్మరణ సభ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు శాసనసభ్యులు దామాచర్ల జనార్దన్‌రావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం కొండయ్య, దర్శి టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బాచిన గరటయ్య, మారిటైం బోర్డు చైర్మన్ దామాచర్ల సత్య, టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల చైర్మన్ లంక దినకర్ పాల్గొన్నారు.

## వీరయ్య చౌదరి మృతి టిడిపికి తీరనిలోటు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి నేత మాజీ యంపిపి ముప్పావరపు వీరయ్య చౌదరి ఒంగోలు లో దారుణ హత్యకు గురైన సంగతి విధితమే. వీరయ్య చౌదరి మృతి టిడిపికి తీరని లోటు అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన బాపట్ల పార్లమెంట్ అధికారి ప్రతినిధి, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి సంస్మరణ సభకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హాజరైయ్యారు. హాజరై వీరయ్య చౌదరి చిత్ర పటానికి పూల మాల వేసి దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాళ్ళు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, వలేటి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా శేషశయనారెడ్డి, తిరుమల ప్రసాద్



గిద్దలూరు, మేజర్ న్యూస్: గిద్దలూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరుగగా అధ్యక్షులుగా పాలుగుళ్ళ నాగశేష శయనా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆవుల మంద తిరుమల ప్రసాద్, కోశాధికారిగా ముత్తుముల రంగారెడ్డి, ఉప కార్యదర్శిగా మోదీ పిచ్చయ్య, లైబ్రేరియన్‌గా ఎమ్మె రైడర్ బాబు, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శిగా పాలుగుళ్ళ విజయ్ కుమార్ రెడ్డి, మహిళా కార్యదర్శిగా బుస్సా సంధ్యా రాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగగా ఉదయగిరి మల్లికార్జున రావు పైన బొద్దు ప్రకాష్ ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో బొద్దు ప్రకాష్‌కు 33 ఓట్లు రాగా, ఉదయగిరి మల్లికార్జున రావుకు 10ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా పిడతల రాజశేఖర్ రెడ్డి వ్యవహారించారు. ఎన్నికల తదనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీకి న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో గుండెపోటుతో ప్రయాణికుడి మృతి

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం ప్రయాణికుడు ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దర్శి మండలం కట్టశింగన్న పాలెంకు చెందిన బండారి వెంకటేశ్వర్లు (70) ఒంగోలు వెళ్లేందుకు పొదిలి ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకున్నారు. ఈ క్రమంలో తీవ్ర ఛాతి నొప్పికి గురై బండారి వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందారు. ఆర్టిసి బస్టాండులోని బల్ల మీదే కుప్పకూలడంతో ప్రక్కనే ఉన్న భార్య,ఆర్టిసి సిబ్బంది 108కు సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్దారించారు. దీంతో దిక్కుతోచని భార్య కన్నీరుమున్నీరైంది. కోటి ప్రయాణికుడు గుండెపోటుతో మృతి చెందటం ప్రత్యక్షంగా అక్కడ దగ్గర ఉండి చూసిన ప్రయాణికులకు కలచి వేసింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చందలూరు పి. హెచ్.సిలో కు.ని ఆపరేషన్‌లు


దర్శి మేజర్ న్యూస్. చందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నూతనంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ స్ డిప్యూటీ డియంహెచ్.ఓ డాక్టర్ సృజన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో లో ప్రారంభించారు. డాక్టర్ సృజన, డాక్టర్ బ్లెస్సి 6 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ స్ విజయవంతంగా చేశారు.ఈ 6 మంది కి డాక్టర్ బ్లెస్సి తన సొంత ఖర్చు లతోపండ్లు, భోజనలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లోడాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సురేఖ, సి. హెచ్.ఓ దయమని హెచ్. ఈ.ఓ శ్రీనివాసులు, స్టాఫ్ నర్స్- ఉషారాణి, పుల్లారావు, ల్యాబ్ టెక్నీషియన్- వసంత కుమార్., సుభాషిణి, హాస్పిటల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## వివాహా వేడుకకు హాజరైన డాక్టర్ లలిత్ సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని బట్టువారిపల్లి గ్రామంలో టిడిపి నాయకులు పూజల యోగయ్యా, సుబ్బులు కుమారుని వివాహ కార్యక్రమానికి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హాజరై య్యారు. నూతన వధూవరులు శివ,,మౌనిక లను టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అశ్వరాధించారు. ఆయన వెంట దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, బట్టువారి పల్లె గ్రామంలోని టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గొట్టిపాటి హర్షవర్ధన్



పంగులూరు, మేజర్‌న్యూస్:రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ మండల కేంద్రం పంగులూరులోని తల్లపనేని వారి వివాహానికి హాజరయ్యారు. తల్లపనేని రామాంజనేయులు అనిత దంపతుల కుమార్తె వైష్ణవి వివాహ వేడుక స్థానిక ఎమ్.ఎస్.ఆర్ & బి.ఎన్.ఎమ్ జూనియర్ కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు గొట్టిపాటి హర్షవర్ధన్ హాజరై నూతన వధూవరులు చి.ల.సౌ:-డా వైష్ణవి, చి. సెల్వరాజ్‌లకు ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి గొట్టిపాటి వ్యక్తిగత కార్యదర్శి కుక్కపల్లి శ్రీనివాసరావు వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావూరి రమేష్, జాగర్లమూడి సుబ్బారావు (జె కె సి), బాచిన చౌదరి బాబు, మెడికల్ శ్రీను, పోతిన ప్రసాద్, పలు ఉపాధ్యాయులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఖేలో ఇండియా బీచ్ గేమ్స్‌కు పొదిలి క్రీడాకారుడు కె.కొండారాజు ఎంపిక



పొదిలి, మేజర్‌న్యూస్: ఖేలో ఇండియా బీచ్ గేమ్స్‌కు పొదిలి క్రీడాకారుడు కె.కొండారాజు ఎంపికయ్యారు.రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 6 వ తేదీన కర్నూలు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర బీచ్ సెపక్ తక్రా జట్టు ఎంపికలో పొదిలి క్రీడాకారుడు కె.కొండారాజు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టు కి ఎంపికయ్యారు. ఎంపికైన జట్టు ఈ నెల 19 నుండి 24 వరకూ గుజరాత్ రాష్ట్రంలో జరగబోయే ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ 2025 లో పాల్గొంటుందని పొదిలి వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు.

## సంవత్సరాల నుంచి నెలకొన్న సమస్యకు పరిష్కారం చూపిన కమిషనర్



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక శ్రావణి ఎస్టేట్ వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్ళే దారిలో కొన్ని సంవత్సరాలుగా రహదారిపై మురుగు పెరుకపోయి ప్రజలు,భక్తులు ఆ రహదారి నడవాలంటే కష్టంగా మారింది. ఆ సమస్యను నగర కమీషనర్ నారాయణరెడ్డికి అక్కడి ప్రజలు విన్నవించారు. అందుకు తక్షణమే స్పందించిన కమీషనర్ నారాయణరెడ్డి బుధవారం జెసిబి సహాయంతో తాత్కాలికంగా రొడ్డుకు ఇరువైపుల కాలువలు త్రవ్వించి మురుగు నీరు పారేవిధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో అక్కడి ప్రజలు కమిషనర్ కేవిఎన్ నారాయణ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్యే ముత్తుముల





గిద్దలూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని నంద్యాల -ఒంగోలు రోడ్డు లోని పద్మావతి గార్డెన్స్‌లో గుండ్రెడ్డిపల్లె గ్రామానికి చెందిన దూదేకుల చంటి చిన్న షరీఫ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఉపాస్ ఉచిత హెల్త్ స్క్రీనింగ్ క్యాంపునకు విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు తపాలా కార్యాలయంలో సీనియర్ పోస్ట్ మాస్టర్ బి.శ్రీనివాసరావు సహకారంతో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు గురువారం నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి నిర్వహించిన స్క్రీనింగ్ క్యాంపు నందు సుమారు 120 మందికి షుగరు, బిపి, బిఎంఐ వైద్య పరీక్షలు నిర్వహించారు. స్క్రీనింగ్ క్యాంపు నందు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నవారికి ఏడు రోజుల కాల వ్యవధి కల ఉచిత ఓపి, సిఆర్‌పి, పిపిబిఎస్, టిఎస్‌హెచ్, ఆర్‌ఏ ఫాక్టర్ వైద్య పరీక్షలు హాస్పిటల్ నందు ఉచితంగా చేయనున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ తెలియ చేశారు. హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం వలన ముందస్తు ఆరోగ్య సమస్యలు గుర్తించి సరియైన వైద్యం చేయించుకోవడానికి ఉపయోగకరం అవుతుందని ఉపాస్ హాస్పిటల్ వైద్య బృందం తెలియ చేశారు. హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు నందు అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్, సిబ్బంది పాల్గొన్నారు.





# శుభకార్యాల్లో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ గురువారం పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. ముందుగా ఒంగోలు నగరంలోని కమ్మపాలెం నందు గడ్డం వెంకట రమేష్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం నగరంలోని కమ్మపాలెంలో శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుండి ఒంగోలు మండలం దసరాజుపల్లె గ్రామంలోని పులిచర్ల సుబ్బారెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నగరంలోని మంగమూరు రోడ్డు జంక్షన్ అచలనాంద ఆశ్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుళ్ళాపల్లి గ్రోత్ సెంటర్ నందు శ్రీ వరసిద్ధివినాయక స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.



# పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు

### త్రోవగుంటలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొగాకు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావాలనేది ప్రభుత్వం లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలులోని త్రోవగుంటలో గల పొగాకు వేలంకేంద్రంను సందర్శించి జరుగుతున్న వేలం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు రైతుల వద్ద నుండి పొగాకు కొనుగోలు విధానాన్ని పరిశీలించి పొగాకు బోర్డు ఆర్ఎం, వేలం నిర్వహణ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రైతులతో మాట్లాడుతూ ఎన్ని ఎకరాల్లో పొగాకు పంట వేశారు. ఎకరాకు ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బం దులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కౌలు, కూలీ రేట్లు పెరగడం జరిగిందని, గిట్టుబాటు ధరలు లేక పొగాకు రైతులు సంక్షోభంలో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన అవసరం వుందని, పొగాకు మంచి డిమాండ్ ఉన్నప్పటికీ రైతుల నుంచి కొనుగోలు చేయడం లేదని, రైతులు తెచ్చిన బేళ్లను నోబిడ్ చేయకుండా గిట్టుబా టు ధరకు కొనుగోలు చేయాలని పొగాకు రైతులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగకుండా పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావాలనేది ప్రభుత్వం లక్ష్యమని, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట పొగాకు బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు, వేలం నిర్వహణ అధికారి తులసి, ఒంగోలు రూరల్ తహసిల్దార్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవస్వామి తిరునాళ్లకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

### ఈవో గిరిరాజ నరసింహబాబు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి నాగులేరు ఒడ్డున వెలసియున్న శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి వారి తిరునాళ్ల మహొత్సవానికి ఏర్పాట్లు సిద్ధం చేశామని ఈవో గిరిరాజ నరసింహ బాబు అన్నారు. గురువారం హనుమంతుని పాడు ఎస్సై కె మాధవరావు ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ10వ తేదీ నుండి ప్రారంభం కానున్న శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి తిరునాళ్ల మహొత్సవానికి ఏర్పాట్లు పరిశీలించి ఆలయ అధికారులతో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు రక్షణ కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని తిరునాళ్లలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తకోట గ్రామంలో దండే వరలక్ష్మమ్మ కుమారుడు చి.వెంకటేశ్వరరెడ్డి, నాగ మానసలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





దొనకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమిపాలన సాగుతుం దని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని అరవల్లి పాడు గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహొత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కడియాల లలిత్ సాగర్ సందర్శించి ప్రసంగించారు. రాష్ట్రాని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మార్చటమే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని అన్నారు దర్శి నియోజకవర్గనీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడతానని దర్శి అభివృదిలో నన్ను ఎవరు ఆపలేరని నేను పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని కుల రాజకీయాలు చేయమని ఈ సందర్భంగా తెలిపారు. అందరూ కలసి కట్టుగా ఉండి రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు దర్శి మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, ఎయంసి ఛైర్మన్ దారం సుబ్బారావు, మండలపార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వ రావు, మండలనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.